క్లుప్తంగా

నేడు భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు

వలిగొండ : మండలకేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం భూభారతి చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కలెక్టర్ హనుమంత రావు హాజరుకానున్నట్లు తెలిపారు.

చౌటుప్పల్ : భూ భారతి చట్టం –2025పై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ హరికృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అవగాహన సదస్సులో ప్రజలు, రైతులు పాల్గొని చట్టంపై అవగాహన పెంచుకోవాలన్నారు.

'లయన్స్' ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ జోన్ చైర్మన్‌గా శ్రీనివాసచారి



చౌటుప్పల్ : లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ జోన్ చైర్మన్‌గా పట్టణ కేంద్రానికి చెందిన లయన్స్‌క్లబ్ మండల మాజీ అధ్యక్షుడు పోలోజు శ్రీనివాసచారి నియమితులయ్యారు. సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయనను ఎన్నుకున్నారు. లయన్స్ జిల్లా గవర్నర్ రేపాల మదన్‌మోహన్ నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసచారి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన లయన్స్‌క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

రైతులను ఆదుకోవాలి

రాజాపేట : అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జ్ క్యామ మల్లేశం డిమాండ్ చేశారు. మండలంలోని రేణుకుంట గ్రామంలో పిడుగు పడడంతో నష్టపోయిన రైతు బండి మల్లయ్యను సోమవారం పార్టీ నాయకులతో కలిసి ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, నాయకులు బూర్గు భాగ్యమ్మ నర్సిరెడ్డి, పీఏసీఎస్ బ్యాంక్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, మండల కురుమ సంఘం అధ్యక్షులు వస్పరి సుధాకర్, భువనగిరి యాదగిరిగుట్ట జడ్పీటీసీలు బీరు మల్లయ్య, తోటకూర అనురాధ బీరయ్య, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, మధుసూదన్ రెడ్డి, గుంటి కృష్ణ పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు న్యాయం చేయాలి

భూదాన్‌పోచంపల్లి : త్రిఫ్ట్ పథకంలో తిరస్కరణకు గురైన దరఖాస్తులను తిరిగి విచారించి చేనేత కార్మికులందరికీ న్యాయం చేయాలని కోరుతూ పోచంపల్లి పద్మశాలి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా చేనేత, జౌళిశాఖ ఏడీ శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. కొత్త మగ్గాలకు జియోట్యాగింగ్ నంబర్లు ఇవ్వాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, ఉపాధ్యక్షుడు భారత భూషణం, ప్రధానకార్యదర్శి బొమ్మ హరిశంకర్, సహాయకార్యదర్శి బిట్ల గణేశ్, కోశాధికారి రుద్ర సూర్యప్రకాశ్, డైరెక్టర్ పొట్టబత్తిని వేణుకుమార్, కటకం శ్యామ్‌సుందర్, కూరపాటి భాస్కర్, గుండేటి శివరాజు, గుండు రాజేశ్వరీ, గుర్రం హేమలత తదితరులు పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలని వినతి

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి కొండకు దిగువన ప్రధాన రహదారి, రింగ్‌రోడ్డు చుటుట్టూ ఏర్పాటు చేసిన లైటింగ్ బోర్డులకు వ్యాపార ప్రకటనల లైటింగ్ బోర్డులు ఏర్పాటు చేసిన వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం ఆలయ ఈఓ భాస్కర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. యాదగిరి ఆలయంలోని ఓ ప్రధానార్చకుడి కుమారుడు తన ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తూ ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన స్ట్రీట్ లైట్లకు ప్రకటనల లైటింగ్ బోర్డులు ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు. అంతకు ముందు ఈఓ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, మాజీ మండల అధ్యక్షులు గుంటుపల్లి సత్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి, జెల్ల భానుచందర్, పట్టణ కార్యదర్శి దొమ్మాట ప్రభాకర్, బోడ బుచ్చిబాబు, మందోజి నరేష్, బెలిదే అశోక్, చిత్తర్ల కృష్ణ, కర్రె లక్ష్మయ్య, లెంకలపల్లి శ్రీను, వంశీ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్ : ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షుడు బబ్బూరి శంకర్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఏఓ జగన్‌మోహన్‌ప్రసాద్‌కు, డీఆర్‌డీఓ నాగిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జీవన్ రెడ్డి, కంకల సిద్ధిరాజు, బైరగోని రమేష్, జెర్రిపోతుల ఉపేందర్, నరేందర్, రామచందర్, బింగి నర్సింహ పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

భువనగిరిటౌన్ : నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. సోమవారం ఆ పార్టీ పట్టణ మూడవ మహాసభను బద్దం వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, సోమన సబిత, వస్తువుల అభిలాష్, చింతల మల్లేశం తదితరులు ఉన్నారు.

ఒరిగిన స్తంభాలు.. పొంచి ఉన్న ప్రమాదం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు మూసీ నది ఒడ్డున హైటెన్షన్ ఇనుప విద్యుత్ స్తంభం పక్కకు ఒరిగి ప్రమాదకరంగా ఉంది. విద్యుత్ అధికారులు ఒరిగిన స్తంభానికి సిమెంట్ స్తంభాన్ని అడ్డుగా పెట్టి వదిలేశారు. బలమైన ఈదురుగాలులు వస్తే విద్యుత్ స్తంభం కూలే ప్రమాదం ఉంది. అదే విధంగా గౌస్‌కొండ గ్రామ శివారులో రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభం ఓ వైపుకు ఒరిగి పడిపోవడానికి సిద్ధంగా ఉంది. అయినా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఒరిగిన విద్యుత్ స్తంభాలు ఎప్పుడు కూలిపోయి ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రమాదం జరుగకముందే అధికారులు స్పందించి ఒరిగిన విద్యుత్ స్తంభాలను సరి చేయాలని పలువురు కోరుతున్నారు.



గౌస్‌కొండ శివారులో ఒరిగిన విద్యుత్‌స్తంభం



జూలూరు సమీపంలో పక్కకు ఒరిగి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభం

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

తుర్కపల్లి : రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని పల్లెపహాడ్, పెద్దతండా, గంధమల్ల గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని దళారులను నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. అనంతరం మండలంలోని మోతిరాం తండాలో బానోత్ మంగ్య రుక్కి ఇంట్లో సన్నబియ్యం తో వండిన భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మదర్ డెయిరీ చైర్మన్ మధున్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నరసింహ రెడ్డి, శంకర్ నాయక్,పట్టునాయక్, భాస్కర్ నాయక్, తహసీల్దార్ దేశ్యా నాయక్, చాడ భాస్కర్ రెడ్డి ఎస్ఐ తక్యూద్దీన్ పాల్గొన్నారు.

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

బొమ్మలరామారం : దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. తేమ లేకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైసు రాజేష్, పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ, వైస్ చైర్మన్ కొండల్ రెడ్డి, పలువురు డైరెక్టర్లు పాల్గొన్నారు.



బొమ్మలరామారం : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న విప్ బీర్ల అయిలయ్య

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఆత్మకూరు(ఎం): ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం అన్నారు. సోమవారం మండలంలోని కొరటికల్ పరిధిలోని రేగులకుంట వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం పక్కీరయ్య, సీసీ వెంకన్న, మాజీ సర్పంచ్ కోల సత్తయ్య, నాయకులు కందడి అనంతరెడ్డి, కందడి దశరథ రెడ్డి, సోలిపురం కట్టెకోల హన్మంతు గౌడ్, తండ శ్రీశైలం, సోలిపురం మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

అడ్డగూడూరు : ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని తహసీల్దార్ శేషగిరి రావు అన్నారు. సోమవారం మండలంలోని అడ్డగూడూరు, చౌల్లరామారం, చిర్రగూడూరు, కోటమర్తి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సెంటర్ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంటఆర్ఐ ఉపేందర్, సీసీ యాదయ్య, వీఏఏ వీరలక్ష్మి, సూజాత, లక్ష్మి, రైతులు వీరయ్య, పరమేష్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

భూముల సమస్యల పరిష్కారానికే 'భూ భారతి'

రాజాపేట : భూముల సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో భూ భారతి చట్టం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ హనుమంతరావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి కారణంగా ఎన్నో సమస్యలతో రైతులు ఇబ్బందులు పడ్డారన్నారు. భూ భారతితో ఆ సమస్యలు తీరనున్నాయని తెలిపారు. కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ భూ భారతి చట్టంలో కేవలం 24 సెక్షన్లు ఉన్నాయన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న సాదాబైనామాలకు మోక్షం కలుగనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మదర్‌డెయిరీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, ఆర్డీఓ కృష్ణారెడ్డి మండల ప్రత్యేక అధికారి ఏడీఏ శాంతి నిర్మల, తహసీల్దార్ అనిత, ఏఓ పద్మజ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, పక్కన కలెక్టర్ హనుమంతరావు

వ్యాక్సినేషన్ క్యాంపు పరిశీలన

భువనగిరి : జిల్లా కేంద్ర ఆస్పత్రిలో సోమవారం హాజ్ యాత్రికుల కోసం ప్రత్యేకంగా వ్యాక్సినేషన్ క్యాంపును ఏర్పాటు చేశారు. డీఎంహెచ్ఓ డాక్టర్ మనోహర్ క్యాంపును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బషీరుద్దీన్, హాజ్ సొసైటి జిల్లా సెక్రటరీ అహ్మద్ జమాల షరీఫ్ పారుఖ్ తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు బానిసకావొద్దు

రామన్నపేట: యువత మత్తు పదార్థాలకు బానిసకావొద్దని ప్రముఖ కవి వాగ్గేయకారుడు జయరాజు అన్నారు. గంజాయి, డ్రగ్స్, ఆన్‌లైన్ బెట్టింగు అనర్థాలపై డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన యువచైతన్య సైకిల్‌యాత్ర ఆదివారం రాత్రి రామన్నపేటలో ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. పిల్లల కదలికలపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆవనగంటి వెంకటేష్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లె మధుకృష్ణ, గడ్డం వెంకటేష్, మందుల విప్లవకుమార్, కవిడె సురేష్, రాము, దుబ్బాక జగన్, జోకు మహేష్, ఎండీ సోహెల్, పెంటయ్య, వెంకటేశం, శ్రవన్‌కుమార్, నీల ఐలయ్య, మునుకుంట్ల లెనిన్, కందుల హన్మంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఆలేరురూరల్ : మండలంలోని శారాజీపేట గ్రామానికి చెందిన దూడల ఆంజనేయులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను 1996–97 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం పరామర్శించారు. అనంతరం రూ. 55వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కంతి మహేందర్, నడిపూడి భాస్కర్, జూకంటి అనీల్, దూడల శ్రీధర్, దూడల శ్రీను, వీరమల్లు, శ్రీను, కె.చంద్రశేఖర్, రమేష్ పలువురు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భూ కబ్జాలను అడ్డుకోవాలి

భువనగిరిటౌన్ : పట్టణ శివారులో గల టీచర్స్ కాలనీలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వెంచర్‌లో గల ప్లాట్లను కొంతమంది కబ్జా చేస్తున్నారని ఆరోపిస్తూ సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట పలువురు బాధితులు ధర్నా చేశారు. నయీమ్ అనుచరులమంటూ కొంత మంది ప్లాట్లను కబ్జా చేస్తున్నారన్నారు. కబ్జాకు గురవుతున్న ప్లాట్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని కోరారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సొసైటీ ప్రెసిడెంట్ రమణి కనకదుర్గ, మూర్తి, రవీంద్రనాథ్, భరత్ భూషణ్, రవికుమార్, టీఆర్ పాండే, వెంకట్, జయంతి, కప, జమునకుమారి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

ఆలేరురూరల్ : బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. సోమవారం ఆలేరు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న రజతోత్సవ సభకు పార్టీ కార్యకర్తలు, నాయకులు తరలిరావాలన్నారు. కార్యక్రమంలో జల్లి నర్సింహులు, పత్తి వెంకటేష్, ఉప్పలయ్య, దయ్యాల సంపత్, శివమల్లు, అజయ్ పాల్గొన్నారు.

తుర్కపల్లి : బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, జెడ్పీ మాజీ చైర్మన్ బీకు నాయక్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం వరంగల్ సభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నరసింహా రెడ్డి, సత్యనారాయణ, శాగర్ల పరమేష్, శ్రీకాంత్, బాలకృష్ణ, భాస్కర్ నాయక్, కృష్ణ పాల్గొన్నారు.

మోటకొండూర్ : కాంగ్రెస్ మాయమాటలను ప్రజలు నమ్మరని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ బురాన్, అనంతుల జంగారెడ్డి, జివిలికపల్లి వెంకటేష్, దడిగె మధు, కాదూరి ఎలేందర్, కొంపల్లి పరుశరాం, నల్ల జహంగీర్, బొట్ల నవీన్ పాల్గొన్నారు.



తుర్కపల్లి : వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత



ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య , కాంగ్రెస్ నాయకులు

బొమ్మలరామారం : భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్‌తోనే అన్నివర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రజా ధనాన్ని దొచుకొని దాచుకుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తుందని విమర్శించారు. పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైసు రాజేష్, మహిళ కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు పడమటి పావని, నిర్మల, సునీత, సింగిల్ విండో మాజీ చైర్మన్ మోకు మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రాజేశ్వర్, మాజీ సర్పంచ్ చీర సత్యనారయణ, మల్లేష్, శ్రీరాములు నాయక్, రామిడి జంగారెడ్డి, ఆగం రెడ్డి, తిర్మల వెంకటేష్ గౌడ్,ముద్ద శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఏకం కావాలి

భువనగిరి: ప్రజాస్వామ్య పరిరక్షణకు ఏకం కావాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వడపర్తి, హన్మాపురం, బీఎస్ తిమ్మాపురం గ్రామాల్లో సోమవారం బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిక్కుల వెంకటేశం, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మంగ్రప్రవీణ్, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పాశం శివానంద్, నాయకులు బాలయ్య, మధు, మహేందర్, సత్తయ్య, శ్రీశైలం మహేష్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

మోత్కూరు : పెండింగ్‌లో ఉన్న పాల బిల్లులు వెంటనే చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు, జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని పాలడుగు గ్రామంలోని విజయ డెయిరీ పాల కేంద్రం వద్ద సోమవారం పలువురు రైతులతో కలిసి ఈ నెల 24న ఆలేరులో నిర్వహించనున్న పాడి రైతుల రాష్ట్ర సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతులు దడిపల్లి ప్రభాకర్, పబ్బు మచ్చగిరి, ముక్కాముల నర్సయ్య, జక్కుల వెంకన్న, దడిపల్లి సుదర్శన్, విజయేందర్‌రెడ్డి, రవి, పక్కీర్, భూపాల్‌రెడ్డి, పిట్టల చంద్రయ్య పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెళ్ల, పల్లెర్ల మదర్ డెయిరీ పాల కేంద్రాల వద్ద సోమవారం పాడి రైతులతో కలిసి పాడి రైతుల రాష్ట్ర సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని సోమవారం తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వంటిపెంటి గోపాల్‌రెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం, భిక్షం, ఎర్కల స్వామి, నాయిని కృష్ణారెడ్డి, బండి స్వామి, మల్లేశం పాల్గొన్నారు.

రోడ్డు పనులు పూర్తిచేయాలి



సర్వీస్ రోడ్డు పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని హైవే రోడ్డుకు ఇరువైపులా గల సర్వీస్ రోడ్ల వెంట చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని బీజేపీ మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్ డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలో గల సర్వీస్ రోడ్లను సోమవారం పలువురు బీజేపీ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం సూపరింటెండెంట్ శ్రీనివాస్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షురాలు కదారి కల్పన, మండల అధ్యక్షుడు కై రంకొండ అశోక్, ముత్యాల భూపాల్‌రెడ్డి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, బత్తుల జంగయ్య, ఊడుగు యాదయ్య, వెంకటేశం, సురేఖ, కృష్ణ, సురేష్, రంగయ్య, అయిలయ్య పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

భువనగిరిటౌన్ : గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని భువనగిరి సీడీపీఓ శాగంటి శైలజ అన్నారు. సోమవారం భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోషణ పక్షం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ పోషకాహారం ప్రాముఖ్యతను తెలుసుకోవాలని అనంతరం పలువురు గర్భిణులకు సీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామలింగం, ఏసీడీపీఓ రమ, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి గోద ధనమ్మ అన్నారు. సోమవారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వలిగొండ సెక్టార్ పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గర్భిణులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకుని కాల్షియం టాబ్లెట్లు తీసుకోవాలన్నారు. ఐరన్ కంటెంట్ ఉన్న ఆహారం పాలు, గుడ్లు, ఆకుకూరలు, పప్పు దినుసులు, తృణ ధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కందుల ప్రేమలత, వసంత, పాఠశాల ఉపాధ్యాయురాలు సుధారాణి, వైద్యాధికారి తేజస్విని పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని దాచారం గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు తీసుకోవాల్సిన పోషష్టికాహారంపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ జ్యోతి, ఆర్‌బీఎస్‌కె రామన్నపేట డాక్టర్ ఎన్.గిరిజ , అంగన్‌వాడీ టీచర్ నర్మద, ఆయా లక్ష్మి పాల్గొన్నారు.



భువనగిరిటౌన్: సామూహిక సీమంతం చేస్తున్న సీడీపీఓ శైలజ, అంగన్‌వాడీ సిబ్బంది



మోత్కూరు : గర్భిణులు, బాలింతలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న సూపర్ వైజర్ జ్యోతి

గుండాల : గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని సీడీపీఓ జ్యోత్స్న అన్నారు. మండలంలోని అనంతారం గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం పోషణ పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. పుట్టిన పిల్లలకు ముర్రుపాలు తాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ యాకుపాషాబేగం, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ హాశము, అంగన్‌వాడి టీచర్లు ఉప్పలమ్మ, రేణుక, స్వప్న, ఏఎన్ఎం రజియా తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

భూదాన్‌పోచంపల్లి : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం మండల కన్వీనర్ నోముల గణేశ్ అన్నారు. మండలంలోని పిలాయిపల్లి గ్రామంలో సోమవారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చింతల రామకృష్ణ, మేకల చొక్కారెడ్డి, కొంతం శంకర్‌గౌడ్, కేసారం కృష్ణారెడ్డి, పల్లెకాడి బస్వయ్య, బందారపు సత్తయ్య, కంకణాల యాదగిరి, బందారపు రమేశ్, పుట్ట శివ, శేఖర్, లక్ష్మణ్, బొంగు వెంకటేశ్ పాల్గొన్నారు.


నూతన కమిటీ ఎన్నిక

పట్టణ కేంద్రంలో బీజేపీ పట్టణ కమిటీ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. పట్టణ కమిటీ అధ్యక్షుడు డబ్బీకార్ సాహేశ్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా ఇట్టమోని అంజయ్య, చేరాల లింగయ్య, చిటుకుల అంబదాస్, ఒంటెద్దు సత్యం, ప్రధానకార్యదర్శులుగా ఏలే శ్రీనివాస్, గొలనుకొండ ప్రభాకర్, కోశాధికారిగా సీత లక్ష్మణ్, కార్యదర్శులుగా భారత బాలరాజు, ముటపురం రవి, సభ్యులుగా వనం దశరథ, నక్క సత్యనారాయణ, విడెం సాయి, కటకం జ్ఞానేశ్వర్, సీత మణికంట, చిట్టిమల్ల పాండు, తండ సతీష్, చాదరిమెట్టు భిక్షపతి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కిషన్‌నాయక్, చిక్క కృష్ణ, బస్వలింగం, చొక్కారెడ్డి, చెరుకు వెంకటేశం, రమేశ్, రాజు, సత్యనారాయణ, సుశీల, శ్రీకాంత్ పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

మోత్కూరు : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గూడె మధుసూదన్ యాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆయన వెంట బీజేపీ మండల మాజీ ప్రధాన కార్యదర్శి రాదారపు మల్లేషం, గుంటి సతీష్, బాలనర్సయ్య, నల్లపోగుల వెంకటేష్, బత్తిని సతీష్, నాయిని ఉపేందర్ పాల్గొన్నారు.

శతాధిక వృద్ధుడు మృతి



భూమయ్య (ఫైల్)

రాజాపేట : మండలంలోని సింగారం గ్రామానికి చెందిన శతాధిక వృద్ధుడు వంగరి భూమయ్య(105) సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. భూమయ్యకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు, మనువళ్లు, మనువరాళ్లు, మునిమనుమలు ఉన్నారు. వీరంతా కలిపి మొత్తం 30మంది కుటుంబ సభ్యులు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఆయన మృతి పట్ల పలువురు గ్రామస్తులు సంతాపం తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్



వెల్లంకిలో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

రామన్నపేట : ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మండల విద్యాధికారి గవ్వా జ్యోతి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు కె.శేఖర్ అన్నారు. సోమవారం మండలంలోని వెల్లంకి గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బడిబాట కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి.సురేందర్‌రెడ్డి, పి.మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఇట్టి ఇంద్రారెడ్డి, ఉయ్యాల భిక్షమయ్య, దూదిగాల సువర్ణ, కొసనం మాధవి, తాటిపాముల స్వామి, కర్రె రాజు అంగన్‌వాడీ టీచర్లు అలివేలు, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

దేశ సమైక్యత, సమగ్రతను కాపాడేందుకు కృషి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఏఐవైఎఫ్, సీపీఐ, మహిళా సమాఖ్య నాయకులు

యాదగిరిగుట్ట: దేశ సమైక్యత, సమగ్రతను కాపాడేందుకు ఏఐవైఎఫ్ కృషి చేస్తుందని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరబోయిన మహేందర్ అన్నారు. ఈ నెల 29న నిర్వహించనున్న ఏఐవైఎఫ్ జిల్లా 2వ మహాసభలకు సంబంధించిన కరపత్రాలను సోమవారం పట్టణ కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి బండి జంగమ్మ, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బబ్బూరి శ్రీధర్, మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, మున్సిపల్ మాజీ కోఆప్షన్ మెంబర్ పేరబోయిన పెంటయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు, సీపీఐ పట్టణ కార్యదర్శి గోపగాని రాజు, వెంకటేష్, అనంతుల నరసింహ, రాజు, శ్రీను పాల్గొన్నారు.

వలిగొండ : ఈ నెల 29 న యాదగిరిగుట్ట లో నిర్వహించనున్న ఏఐవైఎఫ్ జిల్లా రెండవ మహాసభను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు మారోజు నర్సింహా చారి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఆ కార్యక్రమంలో సాయి కుమార్, బోడిగే సుదర్శన్, పవన్ కుమార్, నరేష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయం ఏర్పడితే 'కంట్రోల్ రూమ్'ను సంప్రదించాలి

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలో విద్యుత్ అంతరాయం ఏర్పడితే కంట్రోల్ రూమ్ నంబర్ 7901099560ను సంప్రదించాలని ట్రాన్స్‌కో ఏఈ రాజుల సతీష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరికోత యంత్రాలకు విద్యుత్‌లైన్లు అడ్డుగా ఉంటే సమాచారం ఇవ్వాలన్నారు.

ఇసుక డంప్‌లు స్వాధీనం

చౌటుప్పల్ : ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా నిల్వ చేసిన 50మెట్రిక్ టన్నుల ఇసుకను సోమవారం పోలీసులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. సీఐ మన్మథకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సంస్థాన్‌నారాయణపురం మండలం గుజ్జ గ్రామానికి చెందిన ఎర్ర లింగస్వామి తంగడపల్లి రోడ్డులో ఇసుకను కుప్పలుగా పోసి ఎలాంటి అనుమతులు లేకుండా విక్రయిస్తున్నాడు. ఇసుక డంప్‌ను స్వాధీనం చేసుకని ఎర్ర లింగస్వామిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

కుక్కల దాడిలో గొర్రెలు మృతి

ఆత్మకూరు(ఎం): కుక్కలు దాడిలో 45 గొర్రెలు మృతి చెందిన సంఘటన మండలంలోని సింగారంలో ఆదివారం రాత్రి జరిగింది. వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన జెట్ట అయిలయ్య తన గొర్రెల మందను గ్రామ శివారులో ఉన్న దొడ్డిలో తోలి ఇంటి వద్ద పడుకున్నాడు. అర్ధరాత్రి సమయంలో గొర్రెల మందపై కుక్కలు దాడి చేశాయి. దీంతో 45 గొర్రెలు మృతి చెందాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు ఆర్ఐ వెంకటేశ్వర్లు ఘటన స్థలాన్ని పరిశీలించి పంచనామ నిర్వహించారు.